# స్నేహం - ద్వేషం

ఆస్నేదాక్

వీధిగుమ్మంలో పోస్ట్‌మేన్ కేక విన్నాడు చంద్రం. చేతిలోవున్న మేగజైన్ టేబులుమీద పడేసి, ఒక్క వుదుటునవెళ్ళి వుత్తరం అందుకున్నాడు. ఎదురు చూసినందుకు ఆ రోజు పోస్టులోవచ్చిన వుత్తరం తనదే కావడంతో అతని ఆనందానికి అవధులు లేకపోయాయి.

ఇంట్లో అందరికి రోజూ ఏదో మూలనుండి వుత్తరాలు వస్తుంటాయి. కానీ, చంద్రానికి మాత్రం ఏ వారానికో, పదిరోజులకో ఒకటి వస్తుంది. అదయినా ఒక్క మధుమూర్తి నుండే!

చంద్రానికి వున్న సన్నిహితుల్లో మధు మూర్తి మొదటివాడు. వాళ్ళిద్దరు కలసిన వేళావిశేషం ఎటువంటిదోకానీ, ఒకరి ప్రాణం మరొకరిలో వుందా అన్నంత సన్నిహితంగా వుండేవారు. వారి స్నేహలత పెరిగి పెద్ద దయి పూలుపూచే సమయానికి మధుమూర్తికి అమాంతం వుద్యోగం రావడం, మరో మూల నున్న హైదరాబాదు వెళ్ళిపోవడం జరగక తప్పలేదు. ఒకరికొకరు దూరమయ్యే సమయం ఆసన్నమయేసరికి శరీరం నుండి ప్రాణం వేరు చేస్తున్నంతలా విలవిలలాడి పోయారు ఇద్దరికిద్దరూ! కలకాలం కలిసి వుందామని కన్న కలలన్నీ ఆనాటితో కరిగి పోయాయి. ఎన్నో యేళ్ళనుండి దగ్గరగా మెలిగిన ఆ స్నేహితులిద్దరు ఒక్క రోజుతో దూరమయి పోయారు. కానీ, మనుషులు వేరైనా మనసులు ఒక్కటే అన్నట్లు వాళ్ల స్నేహలతను అప్పటినుండి ఉత్తరాల రాక పోకలతో పోషించుకుంటూ వస్తున్నారు.

చేతిలో వున్న వుత్తరాన్ని చూసిన చంద్రానికి విలువైన వస్తువేదో దొరికినంత వుత్సాహంగా వుంది. ఉత్తరంలోని అక్షరాలు అతని కళ్ళముందు వేగంగా కదిలాయి.

డియర్ చంద్రా!

ఇవాళ నా మనసు ఎంత తేలికగా వుందో చెప్పలేను. ఆ విషయం విన్న దగ్గరనుండి ఆనందంతో వుక్కిరిబిక్కి రవుతున్నాను. ఆ శుభవార్త ముందుగా నీ చెవిన పడేసి, నా ఆనందంలో నీకు పాలుపంచమని నా మనసు ఒకటే ఆరాటపెడుతుంది. అందుకే వెంటనే నీకీ వుత్తరం రాస్తున్నాను. నేను చెప్పే ఆ శుభవార్తని సంతోషం పట్టలేక ఎగిరి గంతులేస్తావేమో! అదేదో అరవ సినిమాలో హీరోలా సీలింగుఫేను పట్టుకుని గాలిలో గిరగిరా తిరుగుతావేమో!...

బహుశా! ఇది నీకు నేను రాసే ఆఖరి వుత్తరం కావచ్చు. నీకు వుత్తరం రాసే అవసరం ఇంకెప్పుడూ ఏర్పడకపోవచ్చు. ఇదేం పాడు శుభవార్తరా బాబూ! అని గుండెలు బాదుకోగలవు. అలాంటి పిచ్చిపను లేవీ చెయ్యక, ఈ వుత్తరం చివరిదాకా చదువు. ఆ శుభవార్త సంగతి అప్పటికిగాని, నీకు పూర్తిగా అర్థంకాదు.

నాకు ప్రమోషన్ వచ్చినట్టు ఇప్పుడే ఆర్డర్సు అందాయి. ఏదో సాధారణమైన ప్రమోషన్ అనుకుని పొరపాటు పడేవు సుమా!

విశాఖపట్నంలో వున్న మా బ్రాంచికి నన్ను మేనేజరుగా వేస్తున్నారు. ఆరు మాసాలక్రితం నేను ఢిల్లీవెళ్ళి పరీక్ష రాశానని చెప్పాను. గుర్తుందా? ఆ పరీక్షాఫలితమే ఇది! జీతం పెరిగింది. హోదా పెరిగింది. ఏది ఎలా వున్నా నా జీవితాశయం నెఱవేరింది. అదృష్టానికి నా మీద ఒక్కసారిగా ఎంత దయ పుట్టుకొచ్చిందో చూడు! ప్రమోషన్‌తోపాటు తిరిగి నన్ను మనవూరికే ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. నేను రిటైరయ్యే వరకు పని చెయ్యవలసింది అక్కడే! అందుచేత ఇకమీదట మనమధ్య వుత్తరాల రాకపోకలు వుండవు. మనమూలంగా పోస్టల్ డిపార్టుమెంటువారికి కొంత నష్టమూ తప్పదు.

ఈ రెండు మూడు రోజుల్లో నాకు రిలీవింగు ఆర్డర్సు ఇస్తారు. అన్ని పనులు చక్కబెట్టుకుని, అందరికి గుడ్‌బై చెప్పి సోమవారం అక్కడ స్వాగతం అందుకుంటాను. కొన్ని తప్పనిసరి పరిస్థితుల్లో నేను ఆరోజే అక్కడ ఛార్జి తీసుకోవాలి. అందుచేత వచ్చిన వెంటనే నిన్ను కలుసుకొనే అవకాశం దొరక్కపోవచ్చు. మరోలా భావించక ఆ రోజు బుద్ధిగా నువ్వే మా ఆఫీసుకి వచ్చెయ్యి. అప్పుడు తీరికగా అన్ని విషయాలు మాట్లాడుకుందాం.

నీ మధు.

ఆనందం పట్టలేక ఆ వుత్తరాన్ని మళ్ళీ మళ్ళీ చదివాడు చంద్రం. అతనిలో ఒక కొత్త వుత్సాహం చోటు చేసుకుంది. అతని అణువణువునా సంతోషం నిండుకుంది. మధుమూర్తిని వరించిన ఆ వున్నత పదవిని తలచుకుని అతని మనసంతా గర్వంతో నిండి పోయింది.

'భగవంతునికి మధుమూర్తి మీద ఇప్పటికి దయ కలిగినట్టుంది. ఇన్నాళ్ళూ కష్టాలకు ఎదురీది ఓర్పుగా బ్రతికినందుకు ప్రతిఫలం దక్కింది. నిండుగా నవ్వుతూ జీవించే మంచి రోజులు మొదలయ్యాయి. మధుమూర్తి నిజంగా సామాన్యుడు కాదు. జీవితాన్ని తనకు నచ్చిన విధంగా మలచుకునే ఓర్పు, నేర్పు అతనికి వున్నాయి. అనుకున్నది సాధించడానికి తెలివితేటలతో బాటు పట్టుదల వుంది. అందుకే వుద్యోగంలో చేరిన ఆరేళ్ళకే అంతటి వున్నత స్థానాన్ని అలంకరించగలిగాడు.

మధుమూర్తి అదృష్టాన్ని తలచుకుని మరోసారి మురిసిపోయాడు చంద్రం. అటువంటి ఆదర్శమూర్తి తన స్నేహితుడు కావడం గర్వకారణంగా భావించాడు. ఏది ఎలా వున్నప్పటికి ఆరేళ్ళుగా తనకి దూరమైన స్నేహితుడు మళ్లీ దగ్గరవుతున్నాడు.

వాళ్ల స్నేహలత చిగుళ్లు తొడిగే వసంత కాలం తిరిగి వస్తున్నట్లుగా వుంది చంద్రానికి!

* * *

చంద్రం నడుస్తున్నాడు. అతని ఆలోచనలు పరుగెడుతున్నాయి.

తను చూస్తూండగానే మధుమూర్తి జీవితంలో ఎన్ని మార్పులు జరిగాయి?

కష్టపడి డిగ్రీ సంపాదించాడు. కాళ్ళు అరిగేటట్టు తిరిగి వుద్యోగంలో ప్రవేశించాడు. ఆరేళ్లు తిరగక ముందే ఆఫీసరు అయ్యాడు. తన జీవితరథాన్ని సక్రమమయిన మార్గంలో నేర్పుగా నడిపించుకుంటూ వస్తున్నాడు.

కానీ, తను?...

'ఎక్కడున్నావే గొంగళీ అంటే వేసిన చోటే వున్నాను' అన్నట్టు మూడేళ్లు దండయాత్ర సాగించి ఎలాగైతేం పాసయ్యాడు బోడి పి. యు. సి. ఇంట్లో కూర్చోబెట్టి పోషించేవాళ్లు వుండటంచేత బాధ్యత అనేది తనకు తెలిసి రాలేదు. తన జీవితానికి ఒక తీరు, తెన్నూ లేకుండాపోయింది. అందరి దృష్టిలో అసమర్థుడిగా మాత్రం మిగిలిపోయాడు.

వేళ మీద తినడం, విధిగా కాలేజికి వెళ్ళి రావడం, ఆ రెండూ లేనప్పుడు ఇంట్లో గోళ్లు గిల్లుకుంటూ కూర్చోవడం అదీ తన జీవితక్రమం ! క్లాసుల మీద క్లాసులు చదివి పారెయ్యి, పట్టాలు పుచ్చేసుకో అని పెద్దవాళ్లు వుపదేశాలు ఇస్తారుతప్ప, వాటిలో వున్న లోతుపాతులు ఒక్కరూ గ్రహించి చావరు కదా ! చదువుకి తనకీ పొత్తు కుదరదు మొర్రో! అని అరిచి గీపెట్టినా ఒక్కరికీ చీమకుట్టినట్టు కూడ వుండదు. చదివినంత వరకు చాలించేసి వుద్యోగం లాంటిది ఏదైనా వెలగబెడదామని అప్పుడప్పుడు తనకు అనిపిస్తూ వుంటుంది. తను వుద్యోగం చెయ్యడం తప్పనిసరి కాకపోయినా, ఒకరిచేత పల్లెత్తుమాట పడకుండ వుండాలంటే మాత్రం తప్పదు. ఎందుకూ పనికిరాడనుకున్న వెధవ ఈ విధంగానైనా ప్రయోజకుడయ్యాడు అన్న తృప్తి అయినా తన వాళ్లకి మిగులుతుంది. కనుక ఈ చదువు బాధ తప్పాలంటే అదొక్కటేమార్గం కనిపిస్తుంది. ఇంట్లో వాళ్లకి తెలియకుండ అప్పటినుండి ఉద్యోగాన్వేషణ మొదలు పెట్టాడు. ఎటొచ్చీ అవకాశం, అదృష్టం కలిసి రాలేదు.

ఆలోచిస్తూ ఆఫీసు గుమ్మంతో అడుగు పెట్టాడు చంద్రం. అటుగా వెళ్తున్న ప్యూన్‌ని ఆపి, "మధుమూర్తిగారు డ్యూటీలో చేరారా?" అని అడిగాడు

"మధుమూర్తిగారంటే హైదరాబాద్ నుండి వచ్చిన కొత్త మేనేజరుగారేనా బాబూ?" అనుమానంగా అడిగాడు అతను.


అవునన్నట్లు తల వూపాడు చంద్రం.

"ఈ వేళ పొద్దుటే జాయినయ్యారండీ!" వినయంగా సమాధాన మిచ్చాడు.

"మీ స్నేహితుడు చంద్రం వచ్చాడని అతనితో వెళ్లి చెబుతావా?"

"అలాగే సార్ !" అని చెప్పి, అంతదాకా కూర్చోమని అక్కడున్న విజిటర్సు చెయిరు చూపించి వెళ్లిపోయాడు.

ఎదురుగా కనిపిస్తున్న ఆఫీసు హాలుని ఓ మారు కలియ జూశాడు చంద్రం. విశాలంగా వున్న ఆ హాలు ఎంతో అధునాతనంగా కూడ వుంది. ఆఫీసుకి వుండవలసిన అన్ని హంగులూ ఆ హాలుకి వున్నాయి. పెద్దా, చిన్నా గుమాస్తాలు, టైపిస్టులు వగైరా సుమారుఅరవై మంది వుద్యోగులు వున్నారు. ఎవరి పనుల్లో



వారు మునిగిపోయి వున్నారు. అదరాబాదరాగా ప్యూనులు అటూ ఇటూ తిరుగుతున్నారు. ఆ వాతావరణంలో అతనికేదో ఆకర్షణ కనిపించింది.

ఆ ఆఫీసు హాలుకి కొంచెం ఎడంగా ఒక గది వుంది. ఆ గది చిన్నదయినా ప్రత్యేకంగా వుంది. ఆ గదికి మధ్యగా స్ప్రింగ్‌డోరువుంది. కుడివక్క గోడకి 'మేనేజర్' అన్న నేమ్ బోర్డు తగిలించి వుంది. ఆ బోర్డుని చూసినచంద్రం మనసు ఒక క్షణం ఆలోచనలో పడింది.

'అంత పెద్ద ఆఫీసుకి మధుమూర్తి యజమాని!' నోరు విడిచి అడగాలే కాని తనకి క్షణాలు మీద వుద్యోగం వస్తుంది. రోజా ఆలోచనలతో బుర్ర బద్దలు కొట్టుకునే బాధా తప్పుతుంది. మనసులో ఆ వూహ మెదిలిందే తడవు తనకి వుద్యోగం దొరికినంత ధీమా పడిపోయాడు చంద్రం.

"సార్! అయ్యగారు మిమ్మల్ని లోనికి రమ్మన్నారు" అన్న ప్యూన్ పిలుపుకి తేరుకున్నాడు.

స్ప్రింగ్‌డోరు వెనక్కి నెట్టి లోపలికిఅడుగు పెట్టాడు చంద్రం. ఆ గదిలో అడుగుపెట్టిన అతని కాళ్లు సన్నగా వణికాయి. ఎదురు చూడని విధంగా మధుమూర్తి అతణ్ణి కౌగిలిలో ముంచెత్తాడు.

"ఎన్నాళ్లయిందిరా నిన్ను చూసి!" అన్నాడు చంద్రం ఆనందం పట్టలేక.

"ఎన్నాళ్లో ఏమిటిరా? ఎన్ని యుగాలు అయిందని అడుగు"! అన్నాడు మధుమూర్తి నవ్వుతూ !

ఇద్దరు ఎదురెదురుగా కూర్చున్నారు. సంతోషంలో ఎవరికి ఏం మాట్లాడాలో తోచకుండ వుంది. ప్యూన్‌ని పిలిచి కాఫీలు తీసుకు రమ్మని చెప్పాడు మధుమూర్తి. ఆరేళ్ల తర్వాత కలిసిన మిత్రుని కన్నార్పకుండ చూస్తున్నాడు చంద్రం. మధుమూర్తిలో అప్పటికీ ఇప్పటికీ ఎంతో మార్పు కనిపించింది.

ఒకప్పుడు ఎంతో అమాయకంగా వుండే అతను ఇప్పుడు ఎంతో గంభీరంగా వున్నాడు. వెలిసిన రంగు చొక్కాల్లో ఎప్పుడూ వికారంగా వుండే అతను టెర్లిన్ సూటులో ఇప్పుడు ఎంతో నిండుగా వున్నాడు. ఏదో పోగొట్టుకున్నవాడిలా దీనంగా వుండే అతని ముఖంలో సంతోషం కొట్టవచ్చినట్టు కనిపిస్తూంది. అతని ప్రతి కదలికలో ఏదో ఠీవి, హుందాతనం కనిపిస్తున్నాయి.

"ఏమిటిరా కొత్త పెళ్ళికూతురిని చూస్తున్నట్టు చూస్తున్నావు?" రెప్ప వాల్చకుండ తనని చూస్తున్న చంద్రాన్ని అడిగాడు.

"నువ్వు చాలా మారిపోయావురా! ఆరేళ్ళ క్రితం నేను చూసిన అమాయకుడేనా ఈ మధుమూర్తి అని ఆశ్చర్యపడేంతలా మారిపోయావు."

"నేనేమీ మారలేదు కానీ, అభిమానం నీ చేత అలా అనిపిస్తూంది."

"నిజంరా మధు! నువ్వెంతలా మారిపోయావంటే నీ ఎదురుగా కూర్చుని మాట్లాడటానికే నాకు దడ కలుగుతూంది. నా కళ్ళకి ఇప్పుడు నీవు స్నేహితుడిలా కాకుండ ఆఫీసరులా కనిపిస్తున్నావు."


"స్టుపిడ్! ఈ అదంతా గది నాలుగు గోడల మధ్య వున్న మహాత్యం. అంతే! నా మాటకేం గాని, నువ్వు మాత్రం మునుపటి చంద్రంలా లేవు. హైస్కూలులో చదివే రోజుల్లో నువ్వు చేసే అల్లరి, ఆకతాయి పనులు ఇప్పుడు మచ్చుకికూడ నీలో కనిపించడంలేదు. ముఖ్యంగా నీ ముఖంలో తెచ్చిపెట్టుకున్న ఆ సీరియస్‌నెస్ నాకు బొత్తిగా నచ్చలేదు. ఇదంతా ప్రేమలీల కాదు గదా!"

"అలాంటిదేమీ కాదు గాని, కాలమే నాలో ఈ మార్పు తీసుకొచ్చింది. నేను ధనవంతుల ఇంట్లో పుట్టాను. అనుభవించడానికి అన్నీ వున్నాయి నాకు. అయినా ఏదో వెలితిగానే గడుస్తుంది జీవితం. నా కాళ్ళమీద నేను నిలబడలేని అసమర్థుడిగా మిగిలిపోయాను. నీ స్నేహితుడినని చెప్పుకునే అర్హత కూడ నాకు లేదేమోనని అనిపిస్తుందిరా మధూ!" చంద్రం కంఠం కొద్దిగా వణికింది.

"నీవు పొరబడుతున్నావురా చంద్రా! ఈ వుద్యోగంతప్ప లోకంలో నాకెలాంటి ఆధారం లేదు. ఈ నాడు వున్న స్థితికి నేనెలా రాగలిగానో నీకు బాగా తెలుసు. నేను పడిన కష్టాలన్నీ నీ కళ్ళతో చూశావు. డిగ్రీ పూర్తి చెయ్యడానికి నేను పడిన పాట్లు తలుచుకుంటే మనసులో ఇప్పటికీ కంపరం వేస్తుంది. ఆ తర్వాత పైకి చదవాలనే కోరిక వున్నా బాధ్యతలు అడ్డు నిలిచాయి. వెంటనే వుద్యోగాన్వేషణ తప్పనిసరి అయింది. ఉద్యోగం సంపాయించడానికి నేను ఎన్ని బాధలు పడ్డానో నీకు తెలుసు. కాళ్ళు అరిగేటట్టు సంవత్సరం పాటు తిరిగాను. ఆఖరికి ఏదో ఒక వుద్యోగం దొరికింది అనుకుంటే అది ఎక్కడో, ఎన్నడూ చూడని దూరప్రదేశంలో! చీకటిలో వెలుగుని వెదికే నావంటి నిర్భాగ్యుడికి ఆ చిన్న అవకాశం కోటి దీపాల కాంతిగా కనిపించింది. గుడ్డికంటె మెల్లనయం అనుకుని అక్కడికి వెళ్ళక తప్పలేదు. నా సంపాదనతో అక్కడ నేను బ్రతకాలి. ఇటు నన్ను నమ్ముకున్న నావాళ్ళందరిని పోషించాలి. ఈ ఆరేళ్ళూ నిజంగా ఒక విధమైన నరకయాతనే అనుభవించాను. అదృష్ట దేవతకు అమాంతం జాలి కలగడంతో ఈ రోజు ఆఫీసరు నయ్యాను. ప్రస్తుతం వున్నది అనుకునేందుకు నాకీ ఉద్యోగం ఒక్కటే కనిపిస్తుంది.

ఇక నీ విషయం తీసుకుందాం. ఇంట్లో ఆఖరివాడిగా పుట్టడంచేత ఎంతో గారాబంగా పెరిగావు. దర్జాగా కాలేజికి వెళ్ళి చదువుకుంటున్నావు హాయిగా తిని తిరుగుతున్నావు. ఏ బాధ్యతా లేని జీవితంరా నీది. రేపు అనే దాని గురించి నీకు ఆలోచన అక్కరలేదు. బ్రతికినంతకాలము నీకు ఏ లోటూ వుండదు. బాధ్యత తెలిసేవరకు అయినవాళ్ళమీద ఆధారపడి బ్రతకడంలో తప్పులేదు. పిచ్చిపిచ్చిగా ఆలోచించక బుద్ధిగా ఆ డిగ్రీ పూర్తిచెయ్యి. అప్పుడు నీ కాళ్ళ మీద నీవు నిలబడవచ్చు. నీకు కావలసిన స్వాతంత్ర్యం తీసుకోవచ్చు" అన్నాడు వుపన్యాస ధోరణిలో.

"చాలించరా బాబూ! నీ వుపన్యాసం. చిన్నమాటకి చాటంత వుపన్యాసం ఇవ్వడం,



నీకీ అలవాటు పోలేదురా మధు! నీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలి. ఆ సంగతి తర్వాత తీరికగా చెబుతాను. హైదరాబాదు విశేషాలు ఏమైనావుంటే చెప్పు''

''మనం ఇలా మాట్లాడుతూ కూర్చుంటే అయిదు కొట్టేస్తుంది ఈ మేనేజరుగాడు మొదటిరోజే పని ఎగగొడుతున్నాడని అనుకుంటారు. అన్నీ సాయంత్రం మాట్లాడుకుందాం. ఇప్పటికి ఈ కాఫీ తీసుకుందాం'' అన్నాడు మధుమూర్తి ప్యూన్ తెచ్చిన కాఫీ అతనికి అందిస్తూ.

* * *

చీకటి పడటంతో బీచిరోడ్డులో వున్న లైట్లన్నీ ఒక్కసారి వెలిగాయి. క్వాలిటీలో అందమైన ఆ కారాలు కదులుతున్నాయి. దూరాన యారాడకొండ చీకటిలో పడుకున్న దెయ్యంలా వుంది. జనసమ్మర్దంతో బీచి అంతా సందడిగా వుంది.

మిత్రులిద్దరు బీచిలో ఒక మూల కూర్చున్నారు. మధుమూర్తి హైదరాబాదు విశేషాలు గురించి చెబుతున్న వాడల్లా ఏదో స్ఫురణకు వచ్చినట్టు ఆగి, ''చంద్రా! ఉదయం ఆఫీసులో ఏదో ముఖ్యమైన విషయం చెప్పాలన్నావు. ఆ సంగతేమిటో ముందు చెప్పు'' అన్నాడు

''అబ్బే! ఏమీలేదురా! ఏదో తోచక అలా అన్నాను'' అన్నాడు చంద్రం చెప్పడానికి సంశయిస్తూ.

''చంద్రా! ఏదో దాస్తున్నావని నీ ముఖమే చెబుతూంది నా దగ్గర కొత్తగా మొహమాటమెందుకురా? ఆ విషయం ఏమిటో నువ్వు చెప్పితీరాలి. లేకుంటే నా మీద ఒట్టే!'' మధుమూర్తి కంఠంలో ఆతృత ధ్వనించింది.

''పెద్ద విశేషమేమీ కాదుగాని, మీ ఆఫీసులో నాకేదైనా వుద్యోగం ఇవ్వాలి'' పడుతూ లేస్తున్న కెరటాలు కేసి చూస్తూ అన్నాడు.

''ఒరేయ్!'' ఇదేం పాడు జోకురా?'' అన్నాడు నమ్మలేక.

''నిజమేరా మధూ! నువ్వు నమ్మలేవు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నేను ఏదోఒక వుద్యోగం చెయ్యడం అవసరం'' బాధపడుతూ చెప్పాడు చంద్రం.

''అదేమిటిరా! నువ్వు వుద్యోగం చెయ్యాల్సినంత ఖర్మేం పట్టిందిరా?'' ఆశ్చర్యం పట్టలేక అడిగాడు

'నీకు అర్థమయ్యేలా ఎలా చెప్పనురా మధు! ఈ జన్మకి నాకు చదువు వంటబడుతుందనే నమ్మకం పోయింది. డిగ్రీ పూర్తి చెయ్యాలంటే మరోజన్మ ఎత్తవలసి వుంటుంది. ఊరికే తిని వృధాగా తిరగడం నాకిష్టం లేదు. గోళ్లు గిల్లుకుంటూ ఎంతకాలమని ఇంట్లో కూర్చోను? అందరు నన్ను కొరగానివాడిగా చూస్తుంటే నాకెంతో బాధగా వుంది. అందుకే నా కాళ్ళమీద నేను నిలబడి బ్రతకాలనుకుంటున్నాను. ఈ గుండెల్లో బరువు ఆవిధంగానైనా కొంత తగ్గుతుంది. నువ్వు కాదంటే నా బాధ చెప్పుకోవడానికి ఎవరూ వుండరు.''


''అయినా నువ్వు మా ఆఫీసులో ఏం వుద్యోగం చేస్తావు? నీ క్వాలిఫికేషన్స్ గుమస్తా వుద్యోగానికి తప్ప మరోదానికి సరితూగవు.''

''ఫర్వాలేదురా! నేను అడ్జస్టు అయిపోగలను. మన మంచితనానికి మచ్చ తీసుకురాని ఏ వుద్యోగమైనా సరే! నాకున్న అర్హతలకి గుమాస్తా పోస్టుకూడ ఎక్కువే!''

''నువ్వు తొందర పడుతున్నావేమోరా చంద్రా! మరోసారి బాగా ఆలోచించు. మనిద్దరం ప్రాణానికి ప్రాణంగా మెలిగిన స్నేహితులం. నేను ఆఫీసుకి మేనేజరుని. నా క్రింద నీవు ఒక మామూలు గుమాస్తాగా పనిచెయ్యటం నా కిష్టంలేదు. అందుకు నా మనసు సుతరాము ఒప్పుకోవడంలేదు. మన స్నేహానికి మధ్య ఇలాంటి అడ్డుగోడలు వుండకూడదు. నా మాట విని నీ అభిప్రాయం మార్చుకో! నా వలన జరిగేది ఇంకేదైనా వుంటే చెప్పు నిరభ్యంతరంగా చేస్తాను'' నచ్చ చెప్పడానికి ప్రయత్నించాడు మధుమూర్తి.

''పోనీరా మధు! నా కోసం నువ్వేమీ చెయ్యవద్దు. నా తలరాత ఎలావుంటే అలా జరుగుతుంది'' అన్నాడు చంద్రం కొంత సీరియస్‌గా.

ఆ మాటకు మధుమూర్తి మనసు చివుక్కుమంది. కానీ, అదేమీ బయటకు కనబరచకుండ, ''చంద్రా! నీకు వుద్యోగం ఇవ్వడానికి నాకు ఇష్టం లేకకాదు. మన స్నేహాన్ని వున్నతంగా భావించి అలా అన్నాను. చెయ్యాలని అంత పట్టుదలగావుంటే నేను మాత్రం ఎలా కాదనగలను? అలాగే నీ ఇష్ట ప్రకారం కానియ్! మా ఆఫీసులో ప్రస్తుతానికి ఒక గుమస్తాపోస్టు ఖాళీగా వుంది. హెడ్‌ఆఫీసునుండి ఆర్డర్సు రాగానే పేపరులో




ప్రకటించే ఏర్పాటు చేస్తాను. అప్పుడు నువ్వు కూడ అప్లై చెయ్యి. ఒకటి మాత్రం గుర్తుంచుకో! అర్హతలను బట్టే మా ఆఫీసులో వుద్యోగం ఇవ్వాలి. నామీద పూర్తి విశ్వాసంతో సెలక్షను బాధ్యత కూడ నాకే అప్పగించారు. నా బాధ్యతా నిర్వహణలో ఎలాంటి లోపమున్నా పరిణామం మాత్రం చాల తీవ్రంగా వుంటుంది. మా ఫర్మ రూల్సు అలాంటివి. నా శాయశక్తులా ప్రయత్నిస్తాను. ఆ తర్వాత నీ అదృష్టం'' అన్నాడు మధుమూర్తి.

''ఆ మాట చాలురా మధు! నేను తొందర పడివుంటే క్షమించు.''

''ఈ మాత్రానికి క్షమాపణ దేనికిరా? బాగా చీకటి పడింది. ఇంటికి పోదాం పద'' అంటూ పైకి లేచాడు మధుమూర్తి.

* * *

ఆ రోజు ఆదివారం.

వాడుక ప్రకారం మిత్రులిద్దరు పుదయాన్నే 'అప్సర'లో కలిశారు. బేరర్‌కి కాఫీలు ఆర్డరు ఇచ్చి తాపీగా సిగరెట్టు కాలుస్తున్నాడు చంద్రం. కిటికీ గుండా బయటికి దృష్టి సారించి మౌనంగా ఆలోచిస్తున్నాడు మధుమూర్తి.

అన్యమనస్కంగా కూర్చున్న మధుమూర్తిని చూసి, ''ఏమిటిరా! అంత సీరియస్‌గా ఆలోచిస్తున్నావు? ఈ రోజు మౌనవ్రతంగాని పట్టలేదుకదా!'' అన్నాడు చంద్రం నవ్వుతూ.


మధుమూర్తి దీర్ఘంగా ఒక నిట్టూర్పు విడిచి, ''అబ్బే! అదేంకాదుగాని, మొన్న

[38 వ పేజీ చూడండి]

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత డి గోపాలాచార్యుల వారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు—17

రు 15/-లలోనే రేడియో

మా క్రొత్త స్కీము క్రింద మీరు బ్యాటరీ సెల్సుతో పని చేసే మీడియం వేవ్ పాకెట్ ట్రాన్సిస్టర్ పొందగలరు పార్టులు జపాన్‌లో తయారుచేయబడినవి సంగీతం, వార్తలు వగైరా వినండి ఉత్తమంగా పని చేస్తుంది పోస్టేజీ రు 3/— వి పి పార్శెలు కొరకు వ్రాయండి ఆమోదించబడకపోతే వెల వాపసు చెయ్యబడగదు ఇంగ్లీషులో వ్రాయండి
BUNTY RADIOS (B 19)
DURGIANA, AMRITSAR



లిచెన్సా
వాడండి
DZ 1613 ATG

# స్నేహం — ధర్మం

(9వ పేజీ తరువాయి)

జరిగిన సెలక్షను విషయమై ఆలోచిస్తున్నాను'' అన్నాడు మధుమూర్తి

''శుభవార్త చెప్పడానికి కూడ అంత సంశయం దేనికిరా? నన్ను సస్పెన్సులో ముంచి చంపక త్వరగా చెప్పు ఈ రోజు 'బెస్టో'లో నీకు మంచి డిన్నర్ పార్టీ రేపటి నుండి నాకు ఇంట్లో స్వతంత్రపార్టీ!'' ఎంతో వుత్సాహంగా అన్నాడు చంద్రం

''సారీ, చంద్రా! ఆ జాబు నీకు దక్కే సూచన కనిపించడం లేదు ఇలా జరుగుతుందని తెలిసి వుంటే ఈ ప్రయత్నం విరమించుకోమని నీతో ముందుగా చెప్పేవాడిని కానీ, నా వూహ తారుమారయింది ఉన్న నిజం ఇప్పుడయినా నీతో చెప్పక తప్పదు'' బాధపడుతూ అన్నాడు మధుమూర్తి

చంద్రం ముఖంలో వెంటనే రంగులు మారాయి అతనిలో వున్న వుత్సాహం చల్లబడిపోయింది బేరర్ తెచ్చిన కాఫీ సిప్ చేస్తూ మౌనంగా వుండిపోయాడు

'చంద్రా! నిజాన్ని నీవు అర్థం చేసుకునేలా ఎలా చెప్పాలో నాకు అర్థం కాకుండా వుంది ఒక్క ఉద్యోగం కోసం దాదాపు ఎనభై అప్లికేషన్లు వచ్చాయంటే దేశంలో నిరుద్యోగ సమస్య ఎంతగా ప్రబలిపోయిందో తెలుస్తుంది ఆరోజు నీతోబాటు ఇంటర్వ్యూకి వచ్చిన అంతమందిలో ఒకరిద్దరు పోస్టు గ్రాడ్యుయేట్లు కూడా వున్నారంటే నమ్మలేవు అంతమందికి ఉద్యోగం ఇవ్వాలని మనస్సైతే వుంది కానీ, ప్రస్తుతానికి మాకు కావలసింది ఒకరే! మా ఫర్మ్ నిబంధనలు అనుసరించి పరీక్ష పెట్టాను ఒకరిద్దరుతప్ప అంతా సంతృప్తికరంగానే రాశారు కానీ, మెరిట్ ప్రకారం నేను ఒకరినే సెలక్టు చెయ్యాల్సి వచ్చింది అతను ఫస్ట్ క్లాసు గ్రాడ్యుయేటు పైపు, షార్టుహాండు కూడ పాసయాడు అతని రికార్డు చాల బాగుంది ఎటు ఆలోచించినా ఆ వుద్యోగం అతనికే ఇచ్చితీరాలి ఇన్‌స్పెక్షను కోసం ఈ అప్లికేషన్లన్నీ తర్వాత హైదరాబాదు వెళ్తాయి ఒకవేళ ధైర్యంచేసి ఆ వుద్యోగం నీకే ఇచ్చాననుకో! ఆ తర్వాత ఎదురయ్యే పరిణామాలు ఎలాంటివైనా భరించడంతప్ప మనం చెయ్యగలిగేది ఏమీవుండదు ఈ ఇబ్బందులన్నీ ముందు ఆలోచించకుండా నేనే తొందరపడ్డాను అనవసరంగా నిన్ను డిసప్పాయింటు చేశాను'' అన్నాడు మధుమూర్తి నొచ్చుకుంటూ

అతను పడుతున్న మూగవేదన చంద్రానికి అర్థం కాలేదు అతని మాటల్లో పూర్తిగా నిజం లేదనిపించింది ఆరేళ్ల క్రితం తన ప్రాణంలో ప్రాణంగా మెలిగిన స్నేహితుడు ఇప్పుడు చాల మారిపోయాడు అన్నఅనుమానం చంద్రంలో కొత్తగా మొలకెత్తింది లేకుంటే ఆఫీసు సర్వాధికారాలు చేతిలో వుంచుకుని తనకు వుద్యోగం ఇవ్వడానికి అంతగా సంశయించ వలసిన అవసరం ఏముంది? నిజంగా అన్ని ఇబ్బందులు వున్నప్పుడు తనతో ముందే చెప్పవచ్చుగా? అర్థంలేని అనుమానాలు అతని మనసుని చికాకు పెట్టాయి

''నా మాట నమ్ము చంద్రా! నాకున్న పలుకుబడి నంతా వుపయోగించి త్వరలో నీకు ఏదైనా వుద్యోగం వచ్చేలా చూస్తాను అంతవరకు కొంచెం ఓపికపట్టు'' సర్ది చెప్పాలని ప్రయత్నించాడు మధుమూర్తి

''ఇక నువ్వేమీ చెప్పొద్దు నా కోసం నువ్వంత శ్రమ పడనవసరం లేదు నా గురించి నువ్వు ఆలోచించే రోజులు ఆరేళ్ల క్రితమే వెళ్లిపోయాయి ఇప్పుడు నువ్వు చాల పెద్దవాడివయ్యావు నీ కోసం నీవు ఏమైనా చేసే స్థితిలో వున్నావు''అన్నాడు చంద్రం నిష్ఠూరంగా

''చంద్రా!'' వూహించని విధంగా దెబ్బ తిన్నట్లు అదిరిపడ్డాడు మధుమూర్తి

''అవునురా! నేను ఎంతైనా నీ స్నేహితుణ్నిగా! అందులో ప్రాణ స్నేహితుణ్ణి అందుచేత నాతో నువ్వు బేరం చెయ్యలేవు నన్ను నోరు విడిచి అడగడానికి మన స్నేహం అడ్డు వస్తుంది అదే మరొకరయితే అంత మొహమాట పడనక్కర్లేదు ఏం చేస్తాం? రోజులు అలా మారిపోయాయి ఇచ్చేవాళ్ల క్యూలో ఎంతమందైనా వున్నప్పుడు తీసుకునే వాడికి ఆశ ఎందుకు వుండదు? అనుబంధాలను తెంచుకుని మనిషి డబ్బుకి ఎలా అమ్ముడు పోతాడో అర్థమయింది నువ్వు మొదటినుండి స్నేహం, అభిమానం అంటూ ఎందుకంతలా సంశయించావో ఇప్పుడు తెలిసింది పైగా ఏవో రూల్సు, ఇన్‌స్పెక్షన్సు అని సాకులు చెప్పడ మెందుకు? ఉన్నది వున్నట్టు నాతో చెప్పొచ్చుగా!'' చంద్రం ఆవేశంతో ఏం అంటున్నాడో అతనికే అర్థం కాలేదు

అతను వాడిన ఒక్కొక్కమాట వాడిగా

వున్న శూలాల మాదిరి మధుమూర్తి మనసులో గుచ్చుకున్నాయి ప్రాణానికి ప్రాణంగా మెలిగిన స్నేహితుడు అంత పెద్ద నింద నెత్తిన వేస్తాడా? అంతకన్నా నిలువునా ప్రాణం తీసినా అంత బాధ కలిగేది కాదేమో!

కనుకొలకుల్లో సుళ్ళు తిరిగే కన్నీరు ఆపుకుంటూ, "చంద్రా! నన్ను అర్థం చేసుకున్నది ఇంతేనా?" అన్నాడు మ్రాన్పడిపోతూ

చంద్రం చిన్నప్పటి నుండి ఆవేశపరుడని మధుమూర్తికి తెలుసు కానీ, ఆ ఆవేశం తన విషయంలో ఏ నాడు హద్దులు దాటలేదు అలాంటి చంద్రం ఈరోజున ఎందుకలా మారిపోయాడో మధుమూర్తికి అంతు బట్టకుండ వుంది.

తనలో ఎలాంటి నీచమైన కోరికలు లేవని చంద్రానికి ఏ విధంగా నచ్చచెప్పాలో అతనికి అర్థంకాలేదు. చెప్పినా అర్థం చేసుకునే స్థితిలో లేడు చంద్రం

* * *

ఆ సంఘటన జరిగిన కొన్నాళ్ళకే చంద్రం పేరున పోస్టులో ఒక కవరు వచ్చింది లోపలున్న కాగితం తీసి చూశాక అతను ఎగిరి గంతేసినంత పని చేశాడు. అది మధుమూర్తి సంతకంతోవున్న అపాయింటుమెంట్ ఆర్డరు చంద్రం ఇంటర్వ్యూలో సెలక్టు అయినట్టు, వెంటనే వచ్చి డ్యూటీలో చేరమన్నట్టు వుంది అందులో!

అది చూసిన చంద్రానికి నెత్తి నుండి కొండంత బరువు దించినట్టయింది. ఎక్కడలేని వుత్సాహం అతని మనసులో చోటు చేసుకుంది అతని ఆనందానికి పట్టపగ్గాలనేవి లేకుండ పోయాయి.

ఆ ఆనందాని కంతటికీ మూలకారకుడైన మధుమూర్తి వెంటనే అతని స్మృతిపథంలో మెదిలాడు. తప్పు చేసిన కారణంగా అతని మనసంతా సిగ్గుతో ముడుచుకుపోయింది. అవ్యక్తమైన బాధ అతణ్ణి నిలువునా దహించివేసింది ఆ రోజు మధుమూర్తి బహుశా హాస్యానికి తనతో అలా అని వుంటాడు. అంత మాత్రానికే తను ఆవేశపడిపోయాడు. నోటికొచ్చినట్టల్లా మాట్లాడి అతని నిజాయితీని శంకించాడు అతని వ్యక్తిత్వానికి లేని కళంకాన్ని ఆపాదించి అతని సున్నితమైన హృదయాన్ని గాయపరిచాడు

అంతా తన తొందరపాటు మూలంగానే జరిగింది!

మధుమూర్తిని వెంటనే కలిసి తన పొరపాటుకి క్షమాపణ చెప్పుకోవాలి. అతని మనసు ఎంతో నిర్మలమైనది తప్పు చేసిన మనిషిని మన్నించగల ఔదార్యం అతనికుంది ఊహ తెలిసిన దగ్గరనుండి తనతో ఒకటిగా కలిసి తిరుగుతున్న మధుమూర్తికి తన బలహీనతలు బాగా తెలుసు. అందుచేత తనను తప్పకుండ క్షమిస్తాడనే నమ్మకం వుంది చంద్రానికి తన కన్నీళ్లతో పాదాభిషేకం చేసి అయినా అతని క్షమాభిక్ష పొందాలి అప్పటివరకు తన మనసుకి శాంతి అనేది వుండదు ఒక స్థిర నిశ్చయానికి వచ్చాక గుమ్మం కదిలాడు.

ఆఫీసు చేరాక, అలవాటు ప్రకారం స్ప్రింగ్‌డోర్ తెరిచి మధుమూర్తి గదిలో అడుగు పెట్టాడు ఎదురుగా కుర్చీలో కూర్చున్న వ్యక్తిని చూసి ఒక్కడుగు వెనక్కి

---

పన్నులు (సుంకాలు) కూడా గిరాకీ, సరఫరా సిద్ధాంతాలని అనుసరిస్తాయట.

గిరాకీ ప్రభుత్వానిది, సరఫరా ప్రజలదీ...

---

వేశాడు రోజూ మధుమూర్తి కూర్చునే ఆ సీటులో మరెవరో కొత్త వ్యక్తి వుండటం చూసి నిర్ఘాంతపోయాడు చేష్టలుడిగినవాడిలా క్షణకాలం, ద్వారం దగ్గరే నిలబడిపోయాడు

ఉలుకు, పలుకు లేకుండ స్థాణువులా నిలబడిన చంద్రాన్నిచూసి, "ఏం కావాలి మీకు?" అని అడిగాడు అతను.

ఆలోచనలనుండి తేరుకుని అతనికి విష్ చేశాడు చంద్రం. కానీ, ఏమని బదులు చెప్పడానికి అతని బుర్ర వెంటనే పనిచెయ్యలేదు. ఏదో ఒకటి చెప్పకపోతే బావుండదు. మౌనంగా వెనక్కి వెళ్ళిపోతే మర్యాదగా వుండదు ఆలోచిస్తుండగా జేబులోవున్న అపాయింటుమెంట్ ఆర్డరు గుర్తుకొచ్చింది. ఆలస్యం చెయ్యకుండ ఆ ఆర్డరు తీసి అతనికి చూపించాడు

"సో, మొన్న జరిగిన ఇంటర్వ్యూలో సెలక్టు అయింది-మీరేనన్నమాట! గుడ్! ఇవాళే చేరతారా డ్యూటీలో?" అని అడిగాడు ఆర్డరు చూసి.

"లేదండీ! ఇవాళ కొన్ని ముఖ్యమైన పనులున్నాయి. రేపటివరకు గడువు వుంటుందో, లేదోనని కనుక్కుందామని వచ్చాను" అన్నాడు చంద్ర అప్పటికి వదిలేస్తే చాలనట్టు.

"ఓ యస్! ఈ వారం రోజుల్లోగా మీరు ఎప్పుడయినా జాయిన్ కావచ్చు" అని చెప్పాడు అపాయింటుమెంట్ ఆర్డరు తిరిగి ఇచ్చేస్తూ.

అతనివద్ద సెలవు తీసుకుని బయటపడ్డాడు చంద్రం. అతని అడుగులు బరువుగా ముందుకు పడుతున్నాయి అతని గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి అతని మస్తిష్కంలో అనేకమైన ఆలోచనలు చోటు చేసుకున్నాయి

'మేనేజరు సీటులోవున్న ఆ కొత్త వ్యక్తి ఎవరు? రోజూ ఆ స్థానంలో కూర్చునే మధుమూర్తి ఏమయినట్టు? కొన్నాళ్ళు ఆఫీసుకి శలవు పెట్టాడా? మరో చోటుకి ట్రాన్స్‌ఫర్ చెయ్యబడ్డాడా?' ... ఎటూ నిర్ణయించుకో లేక పోయాడు చంద్ర.

ఆఫీసు గుమ్మం దాటుతుండగా ఆర్డర్లీ వెంకయ్య కనిపించి, "చంద్రం బాబూ! మీరు ఆఫీసుకి వస్తే ఈ కవరు మీకిమ్మని మధుబాబుగారు ఇచ్చారు" అని ఒక కవరు అతని చేతిలో పెట్టాడు.

మధుమూర్తికోసం తరచు ఆఫీసుకి వస్తూ పోతుండటం వలన చంద్రానికి బాగా తెలుసు. అందుచేత తన మనసులో వున్న సందేహాన్ని అతనిముందు పెట్టాడు.

"అదేటి బాబూ! ఈ విషయం తమరికి ఇంకా తెలీదా? ఆ బాబూ వుద్యోగానికి రాజీనామాచేసి వెళ్ళిపోయారు. ఏం ఇబ్బందులోగాని, పాపం! బంగారంలాంటి వుద్యోగం వదిలేశారు. ఇప్పుడు మీరు మాట్లాడి వచ్చారే! ఆయనే కొత్త మేనేజరు. మొన్ననే హైదరాబాదు నుండి వచ్చారు" అని చెప్పి వెళ్ళిపోయాడు.

చంద్రానికి అంతా అయోమయంగా వుంది మధుమూర్తి ఎందుకలా చేశాడో అతనికి అర్థం కాకుండ వుంది. తనలా తొందరపడే స్వభావం అతనికి ఎప్పుడూలేదు. ఏ పని చేసినా ఎంతో నిశితంగా ఆలోచించి చేస్తాడు. అలాంటిది అంత అకస్మాత్తుగా రాజీనామా చేశాడంటే ఏదో బలమైన కారణం వుండే తీరుతుంది!... ఆలోచిస్తూ చేతిలోవున్న కవరు చించాడు చంద్రం. లోపలున్న వుత్తరం పైకితీసి మడత విప్పుతుండగా అతని చేతులు సన్నగా వణికాయి.

చంద్రా!

నేను వుద్యోగానికి రాజీనామా ఇచ్చిన సంగతి ఈ సరికి నీకు తెలిసే వుంటుంది. కానీ, నేను ఆనిర్ణయాన్ని ఎందుకు తీసుకోవలసి వచ్చిందో

# స్నేహం — ధర్మం

నీకు తెలీదు. నా మీద నీవు మోపిన కళంకాన్ని తుడిచి వెయ్యడానికి మరో మార్గం కనిపించ లేదు. నా వ్యక్తిత్వాన్ని నువ్వు అంత హీనంగా అంచనా వెయ్యడం సహించలేక ఈ సాహసానికి పూనుకున్నాను

చంద్రా! నా దృష్టిలో 'స్నేహం' మాటలకు అందని ఒక పవిత్రమైన బంధం. ఆమాటను స్వార్థంతో పొరపాటున కూడ ముడి పెట్ట కూడదు. మన అవసరం కోసం స్నేహాన్ని ఒక ఆయుధంగా ఎప్పుడూ వాడుకోగూడదు అలాంటి స్నేహం మధ్యలోనే తెగిపోతుంది తప్ప శాశ్వతంగా నిల్వదు. అది అక్షరాలా నిజమేనని ఈరోజు మన విషయంలో రుజా వయింది.

నీ వుద్యోగం కోసం మన స్నేహాన్ని ఒక సాధనంగా వినియోగించావు. అందుకోసం నా వుద్యోగ ధర్మాన్ని విస్మరించమన్నావు. నా బాధ్యతా నిర్వహణలో తప్పటడుగు వేయ మన్నావు. నా మనస్సాక్షిని ముసుగులో దాచేయ మన్నావు. కానీ, నా వ్యక్తిత్వం అందుకు ప్రతి ఘటించింది. స్నేహం కోసం నా వుద్యోగ ధర్మాన్ని విస్మరించలేకపోయాను. బాధ్యతా రహితంగా ప్రవర్తించలేక నీకు వుద్యోగం యివ్వ డానికి వెనుకాడాను. నువ్వు నిజాన్ని నమ్మలేక నన్ను నిందించావు. నా నిజాయితీని శంకించావు. నా వ్యక్తిత్వానికి లేని కళంకాన్ని ఆపాదించి, మన స్నేహాన్ని తెంచుకుని వెళ్లిపోయావు.

స్నేహం కోసం వుద్యోగధర్మాన్ని విస్మరిం చాలా? ఉద్యోగ ధర్మం కోసం స్నేహాన్ని వదిలి పెట్టాలా? ఎటు నిర్ణయించుకోవాలో తెలియని సమస్యలో పడిపోయాను. ఎంతగానో ఆలోచించిన మీదట ఆ సమస్యకు ఒక పరి ష్కార మార్గం కనిపెట్టగలిగాను అందుకు అడ్డు నిలిచిన నా మనస్సాక్షిని ఘోరంగా హత్య చేశాను. నా వుద్యోగ ధర్మాన్ని విస్మ రించి నీకు వుద్యోగం ఇవ్వడానికే సిద్ధపడ్డాను. బాధ్యతారహితంగా ప్రవర్తించి ఆఫీసు కాగి తాలను మలినం చేశాను. ఇంటర్వ్యూలో నువ్వే సెలక్టు అయినట్టు ఆధారాలు సృష్టిం చాను. నా మనస్సాక్షిని అంత ఘోరంగా ఎందుకు చంపుకున్నానో తెలుసా? సమయం వస్తే స్నేహం కోసం ఎలాంటి త్యాగమైనా వెయ్యడానికి సిద్ధంగా వుండాలని!

నీ అపాయింటుమెంట్ ఆర్డరు మీద సంతకం పెట్టిన మరుక్షణమే నా వుద్యోగానికి రాజీనామా ఇచ్చాను. నేను చేసిన అక్రమం బయట పడుతుందనే భయంతో కాదు. అందుకు తగిన కట్టుదిట్టాలన్నీ నేను ఆలో చించే చేశాను. నేను తొక్కిన అక్రమమార్గం ఎంత తెలివైన ఆఫీసరుకైనా తెలియనంత జాగ్రత్తపడ్డాను. నా నేరాన్ని ఎవరూ వెలికి తీయలేనంత 'నీట్'గా సమాధి చేసేశాను.



# "నోముల పంట"

ఒయి ఎంద వకుడ నే ము ఎ'చుకుని ఊంటా పిలుచుకొచ్చాను. మా పాప కళకూడా తన స్నేహితుల్ని పిలుచుకొని వచ్చింది. బిలబిలా మంటూ చాలామంది వచ్చారు. నేను మా పాపను హెచ్చరించాను. "పాపా నేను నోము అప్పాలు ఇస్తానుగాని నువ్వు తిను నీ స్నేహితు లకుపెట్టు అయితే ఒక్క పిసరంత కూడా మిగల్చకుండా అందరూ ఇక్కడే తినెయ్యాలి ఎవరూ ఇళ్ళకు తీసికెళ్ళకూడదు. పారవేయ కూడదు." అని బోధపరిచాను.

నాలుగేళ్ల మా పాప "ఓ! అలాగేనమ్మా అంటూ తలూపింది" సాయంకాలానికి చాలా అప్పాలు ఖర్చయాయి. నోము అప్పాలు తిన్న ఆకులు బయట పారేస్తే కుక్కలు ముట్టు కుంటాయని అట్నా ముట్టుకుంటే నోము పాడైపోతుందని అంటారు అందుకని ఆ ఆకులు మా పెరట్లోనే ఒకమూల వేయడానికి వెళ్లాను. అక్కడ మా కళ మరో అరడజను మంది పిల్లలూ వీధికుక్కపిల్ల ఒకదాన్ని పట్టు కుని తంటాలు పడుతున్నారు. కరవటంరాని కుక్కపిల్ల "కుయ్యో కుయ్యో" అంటున్నది "అదేమిట్రా" అంటూ అరిచాను.

"ఈ కుక్కపిల్ల మా ఫెండు మా మాట వినటంలేదు." అన్నారు. "కుక్కపిల్ల మీ మాట ఎలా వింటుంది. దానితో మీకేం మాటలు?" నవ్వుతూ అడిగాను

"పారిపోతున్నది యిలావచ్చి నువ్వు చూడమ్మా" కళ కుక్కతోక గట్టిగా పట్టు కుని అంది.

కుక్కతోక గట్టిగా పట్టుకుని కళ, కుక్క కాళ్ళ చెవులూ పట్టుకుని యింకోపాప దాని నోరు తెరుస్తూ మరోబాబూ పిల్లలంతా నానా బాధ పడుతున్నారు. కుక్కపిల్ల ముఖం తిప్పు కుని పారిపోవడానికి ప్రయత్నిస్తూ కుయ్యో కుయ్యో అంటున్నది


"ఏమిటే? కళా! గోలా!" అన్నాను గదమాయింపుగా ...

"మా ఫెండ్సుకి అప్పాలు పెట్టమన్నావు కదా మూడు అప్పాలు వేశాను దీనికి తింది. నాలుగోదివేస్తే సగంతిని సగం వదిలిపెట్టింది. సొంతం తినాలి విడిచిపెట్ట కూడదని నువ్వు చెప్పావుకదా! సొంతం తిను లేకపోతే నోముకు పనికిరాదంటే వినటంలేదు. అందుకని గట్టిగా పట్టుకుని బలవంతాన నోట్లో పెడు తుంటే తినక అరుస్తున్నది" అన్నాది కళ.

దాంతో నా కాళ్ళు చల్లబడ్డంతయింది. ఎంగిలి ఆకులే కుక్క ముట్టరాదంటే యిలా చేసింది మాపాప.

మీరేచెప్పండి? నేను ఏడవాలో నవ్వాలో?

—ఎస్. కమలాదేవి, గుంటూరు.



నేను తీసుకున్న జాగ్రత్తలన్నీ నా వుద్యోగాన్ని నిలబెడతా యనడానికి సందేహం లేదు కానీ, నా మనస్సాక్షి ముందు ధైర్యంగా నిలబడి నా నేరాన్ని సమర్థించలేను. అందుకే నా వుద్యోగానికి రాజీనామా చేసి వెళ్లిపోతున్నాను.

నాగురించి నువ్వేమీ ఆందోళన చెందకు! కష్టాలకు, కన్నీళ్లకు చేరువగా బ్రతకడం నాకు అలవాటే! నాకోసం కాకపోయినా, నన్ను నమ్ముకుని బ్రతుకుతున్న నా వాళ్లకోసమైనా ఒక బ్రతుకుతెరువు వెదకాలి. ఆ ప్రయత్నంలో నా కాళ్లు ఎటు తీసుకు వెళతాయో నాకు తెలీదు ఎక్కడున్నా నువ్వు సుఖంగా వుండాలని కోరుకుంటాను.

నీ

మధు.

